క్లుప్తంగా

నేడు ధర్మ జాగరణ్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని పీఎస్‌ఎం స్కూల్‌లో ధర్మ జాగరణ్ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్నారు. తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక క్షేత్ర సేవా ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్‌జీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్మ జాగరణ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రీన్‌హోం డైరెక్టర్ బొల్లినేని హరిబాబు నాయుడు పాల్గొనున్నారని తెలిపారు.

జీఓ.58పై అవగాహన

బాలానగర్: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఎల్‌బీఎస్‌నగర్‌లో కార్పొరేటర్ సతీష్‌గౌడ్ గురువారం జీఓ.58పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అర్హులందరూ జీఓ.58కు దరఖాస్తు చేసుకొని లబ్ధిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కంచి భిక్షపతి, కె.రాములు, అఫ్జల్, మొగిలి, శ్రీను, విశ్వనాథ్, ఉదయ్, యాదగిరి, యాదమ్మ, జావీద్, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో పట్టుబడ్డ యువకులు


నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి

భాగ్యనగర్‌కాలనీ: సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఇద్దరు స్నేహితులు గంజాయితో పట్టుపడిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లికి చెందిన బిజ్జా వికాస్ (25), గంట రాకేష్ (26) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఎలాగైన డబ్బులు సంపాదించాలనే తలంపుతో గంజాయి విక్రయించేందుకు పథకం వేశారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌కు అరకుకు చెందిన భాస్కర్ వద్ద 6.5 కేజీల గంజాయిని నగరానికి తీసుకువచ్చాడు. సమాచారం మేరకు కూకట్‌పల్లి, ఎస్ఓటీ బాలానగర్ పోలీసులు కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద మకాం వేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారి వద్ద నుంచి లక్ష రూపాయల విలువ చేసే 6.5 కేజీల గంజాయి, రెండు మొబైల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు రూ.2.56 కోట్ల పనులకు శంకుస్థాపన

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్‌లో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. డివిజన్ పరిధిలోని లక్ష్మీవిహార్ కాలనీలో రూ.25 లక్షలతో సీసీరోడ్డు, నానక్‌రాంగూడ ఎస్సీ బస్తీలో రూ.21 లక్షలతో యూజీడీ పనులు, రాయదుర్గంలో రూ.94 లక్షలతో సీసీరోడ్లు, వినాయక్‌నగర్‌లోరూ.11 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. కార్యక్రమంలో ప్రభుత్వవిప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు పాల్గొంటారు.

బస్‌పాస్ కౌంటర్ పనివేళలు

రాయదుర్గం: ఆర్టీసీ బస్ పాస్ కౌంటర్ సమాచారం బస్‌పాస్ కౌంటర్ ప్రాంతం: గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో లింగంపల్లి బస్టాండులో రెండు బస్‌పాస్ కౌంటర్లు అందుబాటులో ఉంటాయి. నిత్యం ఉదయం 6.30 గంటల నుంచి రాత్రి 8.15 గంటల వరకు అన్ని ప్రభుత్వ పని దినాలలో అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు, సాధారణ పౌరుల బస్‌పాసులు, రెన్యూవల్స్‌ను ఇక్కడ అందించేందుకు ఏర్పాట్లు చేశారు.

ఉచిత ఆరోగ్య కేంద్రం

హఫీజ్‌పేట్: కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో నాదెళ్ల లక్ష్మయ్య మెమోరియల్ ఆరోగ్యం కేంద్రం ఉంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. అవుట్ పేషంట్‌కు రూ.30లు చెల్లించాలి. ప్రతి రోజు సుమారు 25 మంది రోగులకు వైద్య పరీక్షలు అందిస్తారు. వైద్య పరీక్షలు చేసిన వారికి ఉచితంగా మందులు, మైనర్ ఆపరేషన్లు కూడా నిర్వహిస్తారు. జనరల్ ఫిజిషియన్, గైనకాలజీ డాక్టర్లు ఉంటారు. కేంద్రానికి సికింద్రాబాద్, మసీద్‌బండ, కొండాపూర్, మార్తాండనగర్, సుభాష్‌చంద్రబోస్ నగర్, ప్రేమ్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి రోగులు వస్తున్నారు.

గృహిణి ఆత్మహత్య


లక్ష్మి(ఫైల్)

బాలానగర్: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గిరినగర్‌లో పురుషోత్తమ్, లక్ష్మీ దంపతులు తమ ఇద్దరు ఆడపిల్లలతో నివాసం ఉంటున్నారు. గురువారం లక్ష్మి(30) తన ఇంట్లో ఉరివేసుకుని చనిపోయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎండైనా.. వానైనా
రోడ్డు మీదే నిలబడాలి


మోతీనగర్ చౌరస్తాలో ఎండలో నిల్చున్న ప్రయాణికులు

- ఆధునీకరణ పేరుతో బస్ షెల్టర్ తొలగింపు
- నేటికీ నిర్మించని సంబంధిత శాఖ అధికారులు
- రోడ్లపైనే బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు
- ఫిర్యాదులు, వినతులు పట్టించుకోని అధికారులు

మోతీనగర్: మూసాపేట, అల్లాపూర్ డివిజన్‌లలోని పలు ప్రాంతాలైన కబీర్‌నగర్, మోతీనగర్, గాయత్రినగర్, అల్లాపూర్ తదితర ప్రాంతాల్లో ప్రయాణికుల కోసం బస్‌షెల్టర్‌లు ఉండేవి. కొత్తగా బస్ షెల్టర్లు నిర్మిస్తామని నేటికీ చేపట్టలేదు. కొన్ని ప్రాంతాల్లో నిర్మించినా అవి చిరు వ్యాపారులకు అడ్డాగా మారాయి. దీంతో ప్రయాణికులు రోడ్లపైనే బస్సుల కోసం వేచి చూస్తున్నారు.

- ప్రతిరోజు ఉదయం 4 నుంచి రాత్రి 12 వరకు నగరంలోని పలు ప్రాంతాల నుంచి మోతీనగర్ మీదుగా బోరబండ వరకు ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి.
- మోతీనగర్ చౌరస్తాలో బస్ షెల్టర్ నిర్మాణం కోసం ఉమ్మడి రాష్ట్రంలో పలుమార్లు శంకుస్థాపన చేశారు. అది కూడా నేటికీ కార్యరూపం దాల్చలేదు.
- కబీర్‌నగర్‌లో బస్ షెల్టర్ ఉండే దానిని తొలగించి దాని స్థానంలో వాటర్ ఏటీఎంను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దానిని కూడా తొలగించారు.
- అదే స్థానంలో తాత్కాలికమైన లేదా శాశ్వతమైన బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుంది.
- సంవత్సరాలుగా బస్‌స్టాప్‌ను ఏర్పాటు చేయకపోవటంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- స్థానికులు, ప్రయాణికులు ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదని వాపోతున్నారు.
- అంతేకాకుండా మోతీనగర్ చౌరస్తాలో రోడ్డుకు ఇరువైపులా బస్సు షెల్టర్‌లు లేకపోవటం తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.
- ఈ బస్టాప్ పరసరాల్లో ఆటోలను నిలుపుతున్నారు. దీంతో రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.


కబీర్‌నగర్ చౌరస్తాలో బస్ షెల్టర్ లేక రోడ్డుపైనే...

బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి



మోతీనగర్ చౌరస్తాలో బస్ షెల్టర్ల లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నాం. వర్షాకాలం, ఎండాకాలంలో ఇబ్బందులు పడుతున్నాం. వర్షం పడితే షాపుల కింద, చెట్ల కింద నిలబడాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి.

– క్లెం శ్రీనివాస్‌రెడ్డి, మోతీనగర్ నివాసి

ఐడీపీఎల్ స్కాంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

కూకట్‌పల్లి: బాలానగర్‌లోని ఐడీపీఎల్ కంపెనీలో వెయ్యి కోట్ల విలువైన భారీ యంత్రాలను కేవలం రూ.67 కోట్లకే విక్రయించటం పట్ల వస్తున్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని బాలాజీనగర్ బీఆర్‌ఎస్ నాయకులు ప్రభాకర్, సంతోష్ డిమాండ్ చేశారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ జాతీయ నాయకులు, స్థానిక నాయకులను సైతం విచారించాలన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై బీజేపీ నాయకుడు హరీష్‌రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేయటం సిగ్గుచేటన్నారు. కృష్ణారావు సహకారంతో ప్రజాప్రతినిధిగా పేరు తెచ్చుకున్న హరీష్‌రెడ్డి ఆయన స్వార్థ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనమని విమర్శించారు.

స్క్రాప్ స్కాంపై విచారణ జరపాలి:యుగంధర్ రెడ్డి

బాలానగర్: ఐడీపీఎల్ ఫ్యాక్టరీలో స్క్రాప్ టెండర్లలో జరిగిన అవకతవకలపై, ఐడీపీఎల్ భూములను సమగ్ర సర్వే నిర్వహించాలని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు యుగంధర్‌రెడ్డి ఐడీపీఎల్ జనరల్ మేనేజర్‌ను కోరారు. అదే విధంగా వీఆర్‌ఎస్ ఉద్యోగుల ధర్నాపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె.రాజు, సి.కృష్ణ, అస్లాం, నరేందర్, ముక్తర్, ముక్తర్, అహ్మద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



మూసాపేట: మూసాపేట మున్సిపల్ కార్యాలయం సమీపంలో బుధవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమయ్యింది. ఇంట్లో ఎవరూ లేకపోవటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇంట్లోని సామగ్రి పూర్తిగా కాలిపోయింది. ఈ ఇంట్లో నివాసం ఉంటే గణేష్ (26) భార్య, ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటూ రాయి కొట్టే పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గణేష్‌కి అమ్మ, నాన్న, అక్క, అన్న ఎవరూ లేరు. గతంలో అందరూ చనిపోయారు. అగ్ని ప్రమాదం వల్ల జ్ఞాపకంగా ఉంచుకున్న వారి ఫొటోలు కూడా దగ్ధమయ్యాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గణేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ట



గడపగడపకు స్వచ్ఛమైన తాగునీరు


పార్కు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహా బేగం

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- గతంలో ఎండాకాలం వచ్చిందంటే నీటి ఎద్దడి
- నేడు ఆ పరిస్థితి లేదని వ్యాఖ్య

మోతీనగర్: గత ప్రభుత్వాల హయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని పార్కులను నేడు సుందర వనాలుగా తీర్చిదిద్దుతున్నామని కూకట్‌పల్లి నియోజవకర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌లోని సున్నం చెరువు పార్కు, స్టేడియం పార్కుల్లో 1 కోటి 60 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనుల కోసం ఆయన స్థానిక కార్పొరేటర్ సబిహా బేగంతో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా 100 నుంచి 105 సీట్లు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. గత పాలకులు చేయని అభివృద్ధిని 9 సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. గతంలో ఎండాకాలం వచ్చిందంటే నీటి ఎద్దడి ఉండేదన్నారు. నేడు ఆ సమస్యకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఫుల్‌స్టాప్ పెట్టారని అన్నారు. మోతీనగర్ డివిజన్‌లో నిరంతరం మంచినీరు అందించాలనే ఉద్దేశంతో రిజర్వాయర్ కూడా ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి కోసం ఎన్ని కోట్ల నిధులైనా ఇవ్వడానికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సుమారు 20 రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, ఏఈ రంజిత్, ఎస్‌ఆర్‌పి సురేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, పలు సంక్షేమ సంఘాల అధ్యక్షులు, బీఆర్‌ఎస్ నాయకులు, అనుబంధ కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

పర్యావరణ పరిరక్షించటం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం గాయత్రినగర్ పార్కులో పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెట్లు నాటడంతో భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇంటి నిర్మాణం చేపేట్టేటప్పుడు మొక్కలు, ఇంకుడు గుంతలకు స్థలం కేటాయించుకోవాలని సూచించారు. అదే విధంగా పాఠశాలలు, దేవాలయాలు, మసీదు, చర్చిల వద్ద మొక్కల నాటాలని కోరారు.


పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే, స్థానికులు

కార్పొరేటర్ల పర్యటన.. పనుల పరిశీలన


కేపీహెచ్‌బీకాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ డివిజన్‌లో ప్రజా సమస్యలపై కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. బీఎస్‌ఎన్‌ఎల్ క్వార్టర్స్, కేపీహెచ్‌బీకాలనీ 5వ ఫేజు, ఎస్ఎస్ఎల్ అపార్టుమెంట్, మలేషియన్ టౌన్‌షిప్, నార్త్ బ్లాక్ వన్ సిటీ, లోధ బెలిజ, లోధ మెరీడియన్, కేపీహెచ్‌బీ 4వ ఫేజు, వెంచర్2లలో పాదయాత్ర చేశారు. ఆయా కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్లపై చెత్తాచెదారం, పార్కు అభివృద్ధి పనుల వేగవంతం, రోడ్లపై చెట్ల కొమ్మల తొలగింపు, ఖాళీ స్థలాల్లో అభివృద్ధి పనులు చేయాలని అధికారులను కోరారు. ఈ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఈ ఆనంద్, వర్కు ఇన్‌స్పెక్టర్ బ్రహ్మయ్య, జలమండలి మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్, టీఎస్ఎస్‌పీడీసీఎల్ ప్రసన్న కుమార్, రాజు, అర్బన్ ఫారెస్ట్ మమత, ఏఎంహెచ్ఓ సాల్మన్, ఎస్‌ఆర్‌పీ శ్రీనివాస్, ఎంటమాలజీ మహేందర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ విశ్వనాథ్, వీధి లైట్లు పుల్లారావు, రాంకీ ప్రతినిధి హరికృష్ణ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి


సప్తగిరికాలనీలో పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

ఆల్విన్‌కాలనీ: సప్తగిరికాలనీలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి పరిశీలించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, ఏఈ ఆశ, వర్కు ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏ చిన్న సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి: కార్పొరేటర్

మోతీనగర్: రాధాకృష్ణనగర్‌లో గురువారం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేబుల్ సమస్య ఉందని స్థానికులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే రాధాకృష్ణనగర్‌లో సమస్యలన్నిటిని పరిష్కరించామని ఆమె తెలిపారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వీరారెడ్డి, జ్ఞానేశ్వర్, ఇస్మాయిల్, యోగిరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

షటిల్ కోర్టు నిర్మాణ పనుల పరిశీలన..


షటిల్‌కోర్టు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

బాలానగర్: కళ్యాణినగర్‌లో నిర్మాణంలో ఉన్న షటిల్ కోర్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం పాదయాత్ర చేపట్టిన ఆయనకు స్థానికులు సమస్యలను తెలిపారు. ఈ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వినాయక్‌నగర్, నవజీవన్ నగర్‌లలో సైతం పర్యటించారు.

డివిజన్ అభివృద్ధికి నిరంతరం పాటుపడతా...

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అభివృద్ధికి నిరంతరం పాటు పడుతూనే ఉంటానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. గురువారం రూ.45 లక్షలతో చేపట్టనున్న యూజీడీ పనులను అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ, నాయకులు నర్సింగ్‌రావు, ఎజాజ్, జంగయ్య, ఇర్ఫాన్, హరినాథ్, యాదగిరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


అంజయ్యనగర్‌లో యూజీడీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ముద్దం

తెలుగువారి గొప్పతనాన్ని చాటిచెప్పిన మహోన్నతుడు ఎన్టీఆర్


మోతీనగర్ ప్రధాన రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మోతీనగర్: తెలుగు ప్రజల గొప్పదనాన్ని ప్రపంచ నలుమూలల చాటిన గొప్ప మహానటుడు, రాజకీయ దురంధరుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. మూసాపేట డివిజన్ మోతీనగర్ ప్రధాన రోడ్డులో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు రూ.2కే కిలో బియ్యం, అతి తక్కువ ధరకే ధోతి, పంచె అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ హయాంలో పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ముఖ్యంగా ఎంతోమందికి రాజకీయ భవిష్యత్ కల్పించిన మహానాయకుడని కొనియాడారు. ఎన్టీఆర్‌ను చూసే తాను రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవకు అంకితమయ్యానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీహెచ్ సత్యనారాయణ, నాయకులు నాగుల సత్యం గంగపుత్ర, రత్నాకర్‌రావు, కొయ్యాడ రాజ్‌కుమార్‌గౌడ్, పి.చక్రపాణి, తన్నీరు తిరుపతిరావు, ఆంజనేయ ప్రసాద్, బుల్లయ్య, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, రామకృష్ణారావు, గుమ్మడిదల సత్య, కార్తిక్, రామారావు, వీరభద్రరావు, వేణు, రాజ, శ్రీనివాస్, బోడ నర్సింగరావు, పినిపె చిన్న అబ్బులు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ట

నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తా




హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని తులసినగర్, వాంబే గృహసముదాయం, ఖాజానగర్, మహంకాళి నగర్, ఇంద్రాహిల్స్ కాలనీల్లో రూ.75.50లక్షలతో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను చేపట్టనున్నారు. గురువారం కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రతి డివిజన్‌కు ఒక కిలోమీటర్ చొప్పున భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటి ప్రాధాన్యతగా ఈ పనులు పూర్తి చేయనున్నామని పేర్కొన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తులసీనగర్, వాంబే గృహ సముదాయంలో రూ.19.50లక్షలు, ఖాజానగర్‌లో రూ.14 లక్షలతో, మహంకాళి నగర్, ఇంద్రాహిల్స్ కాలనీలో రూ.42 లక్షలతో యూజీడీ పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఏ చిన్న సమస్య అయినా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ ఝాన్సీ, ఏఈ శ్రావణి, వర్కు ఇన్‌స్పెక్టర్ రవి, బీఆర్‌ఎస్, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో రూ.84లక్షలతో పనులు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్, నందమూరినగర్‌లలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అధికారులతో కలిసి గురువారం రూ.84లక్షలతో చేపట్టబోయే వరదనీటి కాలువ, సీసీరోడ్డు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ.. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. యూజీడీ, వరదనీటి కాలువ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.